క్లుప్తంగా

చెత్త తొలగింపు



సాక్షి ఎఫెక్ట్..

నర్సంపేట : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ తోపాటు నర్సంపేట, వర్ధన్నపేట మున్సి పాలిటీల్లో పేరుకుపోయిన చెత్తను అధికారులు సిబ్బందితో తొలగించారు. 'చెత్త కంపు' శీర్షికన 'సాక్షి'లో మంగళవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌తోపాటు నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపాలిటీల్లోని పలు ప్రాంతాలను సందర్శించారు. పేరుకుపోయిన చెత్తను తొలగించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



రాయపర్తి : మండలంలోని కాట్రపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు బూడిద శివ, చెన్నబోయిన హన్షిత్ తేజ, లకావత్ లక్ష్మిప్రియ నేడు (బుధవారం) హైదరాబాద్‌లోని హకీంపేటలో జరగనున్న రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సదరు విద్యార్థులను హెచ్ఎంలు ఝాన్సీలక్ష్మి, కుమారస్వామి స్కూల్ ఆవరణలో మంగళవారం అభినందించారు. అనంతరం హెచ్ఎం మాట్లాడారు. క్రీడా హాస్టల్‌లో 4వ తరగతిలో ప్రవేశానికి ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి పోటీల్లో విద్యార్థులు ప్రతిభ చాటారని చెప్పారు. కార్యక్రమంలో పీడీ సమ్మయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో నానో యూరియా

నర్సంపేట : రైతులకు నానో యూరియా అందుబాటులో ఉందని చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ చింతకింది వంశీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చెన్నారావుపేట, పాపయ్యపేట, కోనాపురం, ఉప్పరపల్లి గోదాములో 96 బాటిళ్ల చొప్పున మొత్తం 384 బాటిళ్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఒక్క బాటిల్‌ను రూ.225కు అందిస్తామని వివరించారు. రైతులు వినియోగించుకోవాలని కోరారు.

క్షీరాభిషేకం



రాయపర్తి : మండలంలోని కొత్తూరులో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లకు సంబంధించిన బిల్లులు విడుదల కావడంతో సీఎం రేవంత్ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి చిత్రపటాలతో కూడిన ఫ్లెక్సీకి మంగళవారం క్షీరాభిషేకం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఇళ్ల నిర్మాణ దశలో ఉండగా నాడు ప్రస్తుత ఎమ్మెల్యే హామీ ఇచ్చిన క్రమంలో బిల్లులు విడుదలయ్యాయంటూ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు చెరుకూరి నాగేశ్వర్‌రావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కందికట్ల యాకయ్య, ప్రధాన కార్యదర్శి చిర్ర నాగరాజు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిర్ర బాబు, నాయకులు గద్దం రాజ్, అంబటి కుమార్, అప్పిడి నర్సింహారావు, తానికొండ రంగారావు, నాలం రవి, కందికట్ల సంతోశ్, కందికట్ల కొమురయ్య, జంపాల సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌హెచ్‌పీఎస్ ఆవిర్భావ వేడుక

నల్లబెల్లి : మండలంలోని మూడుచెక్కలపల్లిలో లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) 29వ ఆవిర్భావ వేడుక మంగళవారం నిర్వహించారు. సంఘం మండల బాధ్యుడు ధరావత్ భోజ్యానాయక్ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు సపావత్ దేవునాయక్, రవీందర్, బానోత్ మంగన్న, భిక్షు, విజయ్, మూడు మంజీలాల్, ఇస్లావత్ నెహ్రూ, భూక్య వెంకన్న, సపావత్ జంకిలాల్, గుగులోత్ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

'పాశమైలారం' బాధితులకు న్యాయం చేయాలి

నల్లబెల్లి : సంగారెడ్డి జిల్లాలోని పాశమైలారంలో కెమికల్ ఫ్యాక్టరీలో చోటు చేసుకున్న అగ్నిప్రమాదంలో మృతి చెందిన, గాయపడిన కుటుంబాలకు న్యాయం చేయాలని ఐఎఫ్‌టీయూ నర్సంపేట ఏరియా కమిటీ అధ్యక్షుడు బరిగెల కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని నారక్కపేటలో ఆ యూనియన్ ఆధ్వర్యంలో మృతులకు మంగళవారం నివాళులర్పించారు. అనంతరం కుమార్ మాట్లాడారు. ఫ్యాక్టరీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు చొప్పున పరిహారంతోపాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పెసర కుమార్, చెన్నమల్ల మొగిలి, రాజు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీలకు భవనాలు కరువు

- చెట్ల కిందే గ్రామ సభలు
- గిరిజన తండాల్లో దుస్థితి

నల్లబెల్లి : తండాల అభివృద్ధిలో భాగంగా మారుమూల గిరిజన ప్రాంతాలను కలుపుతూ గత ప్రభుత్వ హయాంలో నూతన పంచాయతీ ఏర్పాటైన విషయం తెలిసిందే. ఏడేళ్లు గడుస్తున్నా సొంత భవనాలు కూడా లేకపోవడంతో కొన్ని గ్రామాల్లో చెట్ల కిందే సభలు నిర్వహిస్తున్న దుస్థితి నెలకొంది. సౌకర్యాల కల్పనపై ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టి సారించకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.

మండలంలో 19 గ్రామ పంచాయతీలు ఉండగా ఏడేళ్ల క్రితం నాటి ప్రభుత్వం కొత్తగా అర్వయ్యపల్లి, ఆసరవెల్లి, బజ్జుతండా, బుచ్చిరెడ్డిపల్లి, దస్తగిరిపల్లి, ధర్మారావుపల్లి, గొల్లపల్లి, కొండాయిల్‌పల్లి, ముచ్చింపులతండా, నాగరాజుపల్లిలను కొత్తగా గ్రామ పంచాయతీలుగా నాటి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. వీటి ఏర్పాటుతో మండలంలో మొత్తం 29 గ్రామ పంచాయతీలు అయ్యాయి. గ్రామ పంచాయతీలైన గోవిందాపూర్, లెంకాలపల్లి, ముచ్చింపుల, శనిగరం గ్రామాల్లో చేపట్టిన పంచాయతీ కార్యాలయాల భవనాల నిర్మాణ పనులు ఇప్పటికీ



బుచ్చిరెడ్డిపల్లిలో చెట్టు కింద సభ నిర్వహిస్తున్న అధికారులు (ఫైల్)

అసంపూర్తిగానే ఉన్నాయి. సదరు గ్రామాల్లో ప్రభుత్వ స్కూల్, కమ్యూనిటీ హాల్ సైతం, అద్దె భవనాల్లో కొనసాగుతుండడం గమనార్హం. నూతన గ్రామ పంచాయతీలకు ఆదాయం తక్కువగా ఉండడంతో రోజువారీ పారిశుద్ధ నిర్వహణ కష్టంగా మారిన దుస్థితి నెలకొంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నూతన గ్రామ పంచాయతీలకు భవనాల నిర్మాణాలు చేపట్టడంతోపాటు మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

మూడేళ్ల క్రితం నిధులు మంజూరు

మూడేళ్ల క్రితం గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం కోసం ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రూ.20 లక్షలు చొప్పున మంజూరు చేసింది. భవన నిర్మాణ పనులు పూర్తి అయ్యే దశకు చేరుకోగా ప్రభుత్వం బిల్లులు చెల్లింపుల్లో జాప్యం చేసింది. దీంతో మిగతా గ్రామ పంచాయతీల్లో నిర్మాణ పనులు చేపట్టేందుకు ఎవరూ ముందుకు రాలేదు. ఇక ప్రభుత్వం మారడంతో పనులు ప్రారంభించని గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలు చేపట్టవద్దని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది.

పాఠశాలలో ఏర్పాటు చేయడంతో ఇబ్బందులు



మా గ్రామంలో పంచాయతీ కార్యాలయానికి సొంత భవనం లేకపోవడంతో పాఠశాల గదిలో నిర్వహించాం. తీవ్ర ఇబ్బంది పడ్డాం. కొన్నిసార్లు సభలు పాఠశాలలోని చెట్ల కిందే నిర్వహించాం. నిర్మాణ పనులు చేపట్టిన పంచాయతీలకు సంబంధించి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడం తోపాటు పనులు చేపట్టని గ్రామ పంచాయతీల్లో భవనాల నిర్మాణ పనులు చేపట్టేలా ప్రభుత్వం, అధికారులు, నాయకులు చొరవ చేయాలి.

– ఎస్.వెంకన్న, మాజీ సర్పంచ్, బుచ్చిరెడ్డిపల్లి

ఘనంగా వైద్యుల దినోత్సవం



వర్ధన్నపేట : కేక్ కట్ చేస్తున్న సూపరింటెండెంట్



రాయపర్తి : వైద్యులను సన్మానిస్తున్న ప్రతినిధులు

నర్సంపేట/నర్సంపేట రూరల్/వర్ధన్నపేట/రాయపర్తి : నర్సంపేట, వర్ధన్నపేట, రాయపర్తి మండలాల్లో మంగళవారం డాక్టర్ డే ఘనంగా నిర్వహించారు. వర్ధన్నపేటలోని ప్రభుత్వ ఆస్పత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ నర్సింహస్వామి కేక్ కట్ చేసి వైద్యులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. రాయపర్తిలోని పీహెచ్‌సీలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యులను శాలువాలతో సన్మానించారు. ఆశావర్కర్లకు, పేషంట్లకు పండ్లు పంపిణీ చేసి మొక్కలు నాటారు. నర్సంపేటలోని అక్షర ద స్కూల్, బాలాజీ ఇంటిగ్రేటెడ్ స్కూల్, లక్నేపల్లి శివారులోని బాలాజీ టెక్నో స్కూళ్లలో విద్యార్థులు వైద్యుల వేషధారణలో అలరించారు. కార్యక్రమాల్లో బాలాజీ విద్యాసంస్థల అధినేత రాజేంద్రప్రసాద్ రెడ్డి, ట్రెజరర్ వనజ, సెక్రటరీ రాజేశ్వర్‌రెడ్డి, ప్రిన్సిపాళ్లు జ్యోతి, భవానీ, పెరుమాండ్ల రాజేంద్ర ప్రసాద్, ఎన్‌సీసీ థర్డ్ ఆఫీసర్ రియాజుద్దీన్, డాక్టర్ భరత్, రాజ్‌కుమార్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బుద్ద సునీల్‌కుమార్, కార్యదర్శి గారె నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి



కాంగ్రెస్‌లో చేరిన వారితో రాజేందర్, నాయకులు

- పట్టణ కమిటీ అధ్యక్షుడు రాజేందర్

నర్సంపేట : నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కోరారు. పట్టణంలోని కార్ల్ మార్క్స్ కాలనీలో వార్డు కమిటీ ఇన్‌చార్జ్ లక్కర్సు రమేశ్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. పార్టీని సంస్థాగతంగా అభివృద్ధి చేస్తూ కమిటీలు వేస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌లో పలువురు చేరగా వారికి కండువా ఆహ్వానించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా కందికట్ల వీరేశ్, అధ్యక్షుడిగా మహ్మద్ ఆరిఫ్, ప్రధాన కార్యదర్శి పులిపాక రాజేశ్, ఉపాధ్యక్షులుగా ముప్పారపు రాజేందర్, పెండ్యాల మల్లేశ్, సహాయ కార్యదర్శి పొలెపాక రాజు, మహ్మద్ బాబా, కోశాధికారి చింతకింది ఉపేందర్, కమిటీ సభ్యులు ఈసంపల్లి మల్లేశ్, గెల్ల రాజు, పులిపాక నాగరాజు, కల్లెపల్లి రాకేశ్, కందిక కిషన్, రసూల్ ఎన్నికయ్యారు.

ఎంఈఓ పరిశీలన



నర్సంపేట : చెన్నారావుపేట మండలంలోని బాపునగర్, శంకరంతండా, అడ్డబాటతండా ప్రాథమిక పాఠశాలలను ఎంఈఓ సరళ మంగళవారం సందర్శించి ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు పటికలను పరిశీలించారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాల, దుస్తుల అందజేతపై అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులకు సూచనలు, సలహాలు అందించారు.

'లక్కమారి' సంఘం అధ్యక్షుడిగా కుమార్



ఖానాపురం : లక్కమారి కాపు సంఘం గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మేడిగ కుమార్ ఎన్నికయ్యాడు. మండల కేంద్రంలో సంఘం నూతన గ్రామ కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఏసిరెడ్డి రవి, ఉపాధ్యక్షుడిగా ఊరటి కుమారస్వామి, కార్యదర్శిగా ఊరటి అనిల్, సహాయ కార్యదర్శిగా కద్దూరి వినయ్, కోశాధికారిగా సంపత్, సభ్యులుగా సింగిరెడ్డి రమేశ్, స్వామి, కొమురయ్య, చంద్రమౌళి, ఆనంద్, అనిల్, శ్యామ్, రాములు ఎన్నికయ్యారు.

బోనాల పండుగ

వర్ధన్నపేట : స్థానిక ఆల్ఫోర్స్ హైస్కూల్ (సీబీఎస్ఈ)లో మంగళవారం బోనాల పండుగ నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో అలంకరించిన అమ్మ వారి విగ్రహం ఎదుట దీపం వెలగించి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థ అధినేత, వీఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ నరేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు ముమ్మరం చేయండి

- ఎంపీడీఓ శంకర్‌నాయక్

పర్వతగిరి : కొద్ది రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండలంలో పారిశుద్ధ్య పనులు ముమ్మరం చేయాలని అధికారులను ఎంపీడీఓ మాలోతు శంకర్‌నాయక్ ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పారిశుద్ధ్య పనులు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల దరఖాస్తులు, వన మహోత్సవం, తదితరాలపై పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నిర్మాణ పనులు మొదలు పెట్టేలా చూడాలని చెప్పారు. రేషన్ కార్డుల కోసం అందిన దరఖాస్తులను ఈనెల 10వ తేదీలోపు విచారించారని, వనమహోత్సవంలో భాగంగా అన్ని గ్రామాల్లో గుంతలు తవ్వించాలని తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్లు ఏడు రిజిస్టర్లు అప్‌డేట్ చేయాల్సి ఉందన్నారు. ఎంపీఓ శేషు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు వర్షాకాలంలో గ్రామాల్లో సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. బ్లీచింగ్ పౌడర్ అందుబాటులో ఉంచుకోవాలని, ఆయిల్ బాల్స్ సిద్ధం చేయాలని చెప్పారు. సమావేశంలో ఏపీఓ సుశీల్‌కుమార్, ఈసీ రాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీఓ శంకర్‌నాయక్

ఆర్థిక అక్షరాస్యతతో జీవితంలో ఉన్నతి

- ఎంపీడీఓ సునీల్‌కుమార్

ఖానాపురం : ఆర్థిక అక్షరాస్యతతోనే జీవితంలో ఉన్నతి సాధించగలమని ఎంపీడీఓ సునీల్‌కుమార్ స్పష్టం చేశారు. మండలంలోని బుధరావుపేట గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మహిళా సంఘాల సభ్యులకు మంగళవారం నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. ఆదాయంలో కొంత పొదుపు చేసుకునే అలవాటు ఉండడాన్ని ఆర్థిక అక్షరాస్యతగా భావించాలని చెప్పారు. ప్రతిఒక్కరూ సంపాదనలో కొంత దాచుకోవడాన్ని అలవర్చుకుంటే కొంత కాలానికి ఆర్థిక సమస్యలను సులువుగా అధిగమించవచ్చని తెలిపారు. మహిళలు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలతో వ్యాపారాలు ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. కిస్తీల చెల్లింపులో ఏమాత్రం నిర్లక్ష్యం చేయొద్దని చెప్పారు. సమావేశంలో తహసీల్దార్ రమేశ్, బ్యాంక్ అధికారి రాజు, పంచాయతీ కార్యదర్శి రజిత, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీఓ సునీల్‌కుమార్

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



నర్సంపేట : ఈనెల 2 నుంచి తలపెట్టిన 72 గంటల డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ కళాశాలల బంద్ వాల్‌పోస్టర్లను పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు గుర్రం అజయ్ స్థానిక డిగ్రీ కళాశాల ఆవరణలో మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బంద్ తలపెట్టినట్టు తెలిపారు. కార్యక్రమంలో సంఘం డివిజన్ కమిటీ సభ్యులు శ్రీను, అజిత్, రాము, వంశీ, రాజు, కల్యాణ్, పావని, మౌనిక, కల్యాణి, రాణి, చిట్టి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు నెరవేర్చాలి

వర్ధన్నపేట : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో మంగళవారం నిర్వహించిన నల్లబెల్లి, ల్యాబర్తి గ్రామ కమిటీల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో 420 హామీలు ఇచ్చి వాటిని తుంగలో తొక్కి ప్రజలను పక్కదోవ పట్టిస్తోందని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందడానికే డ్రామాలకు తెరలేపిందన్నారు. సమావేశంలో మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, మాజీ జెడ్పీటీసీ మార్గం భిక్షపతి, ల్యాబర్తి గ్రామ కమిటీ ఇన్‌చార్జ్ సంపత్‌రెడ్డి, మాజీ ఆత్మ చైర్మన్ గుజ్జ గోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రేపు విస్తృతస్థాయి సమావేశం

నర్సంపేట రూరల్ : రేపు (గురువారం) ఉదయం 10 గంటలకు విస్తృతస్థాయి ఉంటుందని ఆ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ తెలిపారు. పట్టణంలోని పార్టీ మండల కమిటీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసి సమావేశంలో ఆయన మాట్లాడారు. క్లస్టర్ల ఇన్‌చార్జ్‌లు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డు సభ్యులు గ్రామ కమిటీల అధ్యక్షులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, క్లస్టర్ ఇన్‌చార్జ్ మోటూరి రవి, నాయకులు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుమార్

నర్సంపేట : దేశవ్యాప్తంగా ఈనెల 9న తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్ కార్మికులను కోరారు. ఆ యూనియన్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు మంగళవారం సమ్మె నోటీసు అందజేశారు. అనంతరం కుమార్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు రూపొందించిన నాలుగు లేబర్ కోడ్‌ల వల్ల కార్మికులకు అన్యాయం జరుగుతుందని ఆందోళన వెలిబుచ్చారు. కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూర్చేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. సుదీర్ఘ పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలు, హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మికవర్గం మీదే ఉందన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు హన్మకొండ శ్రీధర్, కందికొండ రాజు, నాయకులు ఇప్ప సతీశ్, జగన్నాధం, కార్తీక్, మొలుగూరి రాజు, మున్సిపల్ కార్మికులు యశోద, హన్మకొండ మరియా, ఉమా, ఎలీషా, తదితరులు పాల్గొన్నారు.

'బీఆర్‌ఎస్ ఆరోపణల్లో నిజం లేదు'

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ పరిధిలోని గరీబ్‌నగర్, కీర్తినగర్‌ల్లో మంజూరైన పనులను ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అడ్డుకుంటున్నారన్న బీఆర్‌ఎస్ కార్పొరేటర్, నాయకుల ఆరోపణల్లో నిజం లేదని కాంగ్రెస్ డివిజన్ కమిటీ అధ్యక్షుడు దుపాకి సంతోశ్ కుమార్, గరీబ్‌నగర్ కమిటీ అధ్యక్షుడు దాసారపు సారన్న తెలిపారు. కీర్తినగర్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. గరీబ్‌నగర్, కీర్తినగర్‌ల్లో రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు గతంలో టెండరు ప్రక్రియ పూర్తి అయినప్పటికీ కాంట్రాక్టర్లు పనులను ప్రారంభించ లేదని చెప్పారు. పనులు జరిగేలా ఎమ్మెల్యే ఇటీవల చొరవ తీసుకున్నారని తెలిపారు. సమావేశంలో నాయకులు వల్లెం సుధాకర్, జానీ, ల్యాదల్ల సంపత్, చెక్క రమేశ్, ఆఫ్రీన్, తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే వ్యాఖ్యలు సరికాదు'

వర్ధన్నపేట : మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుపై వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు వ్యాఖ్యలు చేయడం సరికాదని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి, మండల ఇన్‌చార్జ్ చింతల యాదగిరి అన్నారు. స్థానిక బీఆర్‌ఎస్ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పాలకుర్తి, వర్ధన్నపేట నియోజకవర్గాలను అభివృద్ధి చేసిన ఘనత ఎర్రబెల్లి దయాకర్‌రావుకే దక్కుతుందని చెప్పారు. దయాకర్‌రావును విమర్శించే స్థాయి ఎమ్మెల్యేకు, కాంగ్రెస్ నాయకులకు లేదన్నారు. సమావేశంలో మాజీ ఎంపీపీ అప్పారావు, మాజీ జెడ్పీటీసీ మార్గం భిక్షపతి, మాజీ ఆత్మ చైర్మన్ గోపాల్‌రావు, మాజీ సర్పంచ్ సంపత్‌రెడ్డి, దుగ్యాల మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

పనులు పూర్తికాకుండానే పగుళ్లు



ఆశాలపల్లిలో నిర్మాణంలో ఉన్న సీసీ రోడ్డు (ఇన్‌సెట్‌లో పగుళ్లు బారిన రోడ్డు)

- సీసీ రోడ్డు నిర్మాణంలో నాణ్యతాలోపం..!

సంగెం : మండలంలోని ఆశాలపల్లి క్రాస్ నుంచి రామచంద్రాపురం దారిలో రూ.4.5 కోట్ల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి కాకుండానే పగుళ్లు ఏర్పడుతుండడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సుమారు 10 రోజుల క్రితమే రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఇప్పటివరకు సుమారు 20 శాతం వరకే పనులు జరగ్గా అప్పుడే పగుళ్లు బారపడంతో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదంటూ గ్రామస్తులు మండిపడుతున్నారు. రోడ్డు నిర్మాణంలో నిబంధనలు పాటించడం లేదని తెలుస్తోంది. ప్రభుత్వం, అధికారులు స్పందించి నాణ్యతతో రోడ్డు నిర్మించేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ రాజ్ శాఖ ఏఈ అభిరామ్‌ను వివరణ కోరగా నాణ్యత ప్రమాణాలు పాటించి నిర్మాణం చేయిస్తున్నట్టు తెలిపారు. కోర్ కటింగ్‌లో నాణ్యత ఉంటేనే బిల్లులు ఇస్తామన్నారు.

ప్రచారానికి వచ్చే నాయకులను అడ్డుకోండి

- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

దుగ్గొండి : నియోజకవర్గంలో గతంలో మంజూరైన రోడ్లు, ఇతర పనులు చేయకుంటే స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి వచ్చే కాంగ్రెస్ నాయకులను అడ్డుకోవాలని కార్యకర్తలకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చెప్పారు. మండలంలోని గిర్నిబావిలో పార్టీ మండల అధ్యక్షుడు సుకినే రాజేశ్వర్‌రావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సమావేశంలో సుదర్శన్‌రెడ్డి మాట్లాడారు. లింక్ రోడ్లు, సీసీ రోడ్ల కోసం గతంలో మంజూరైన నిధులను ప్రస్తుత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రద్దు చేయించారని ఆరోపించారు. టెండర్ ప్రక్రియ పూర్తి అయినా పనులను ప్రారంభించడం లేదన్నారు. నాయకులు సమన్వయంతో పని చేయాలని చెప్పారు. మార్పు అంటే నియోజకవర్గ అభివృద్ధి కోసం మంజూరైన నిధులను రద్దు చేయించడమేనా? అని ప్రశ్నించారు. తొలుత మండలంలోని నాచినపల్లి, గుడిమహేశ్వరం గ్రామాల మాజీ సర్పంచ్‌లు పెండ్యాల మమత రాజు, అడప సుధాకర్ బీఆర్‌ఎస్‌లో చేరగా వారికి మాజీ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, నర్సంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొన్నం మొగిలి, నాయకులు కాట్ల భద్రయ్య, వంగేటి అశోక్, రాజ్‌కుమార్, కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, పల్లాటి జైపాల్‌రెడ్డి, మంద శ్యాంసుందర్, శంకేసి కమలాకర్, మేర్గు రాంబాబు, రంగారావు, మహిపాల్‌రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న పెద్ది

నకిలీ పురుగు మందులు విక్రయిస్తే చర్యలు

- నర్సంపేట ఏడీఏ కె.దామోదర్‌రెడ్డి

నల్లబెల్లి : నకిలీ విత్తనాలు, గడువు దాటిన పురుగు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని నర్సంపేట ఏడీఏ కె.దామోదర్‌రెడ్డి హెచ్చరించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో విత్తన, పెస్టిసైడ్స్, ఫర్టిలైజర్స్ డీలర్లతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడువు దాటిన పురుగుల మందులు షాపుల్లో పెట్టొదని, అలాంటివి ఉంటే బాక్స్‌ల్లో పెట్టి వాటి బిల్లులను విధిగా భద్రపరుచుకోవాలని సూచించారు. విత్తనాలు, ఎరువుల నిల్వ, అమ్మకం రికార్డులు, స్టాక్ బోర్డులను నిత్యం అప్డేట్ చేయాలన్నారు. విక్రయ బిల్లులు, ఇన్‌వాయిస్ బిల్లులు, పీసీలు, షాపు లైసెన్స్‌లను షాపుల్లో అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పీసీల్లేకుండా విక్రయాలు చేయకూడదన్నారు. విత్తనాలు, పురుగు మందులు విక్రయించేటప్పుడు రశీదుపై ఎరువులు, విత్తన రకం, లాట్, బ్యాచ్, నంబర్లు రాయడంతో పాటు షాపు యజమాని, రైతు సంతకాలు ఉండేలా చూసుకోవాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఏఓ బన్న రజిత తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏడీఏ దామోదర్‌రెడ్డి

ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తి చేయాలి

- కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేశ్

నర్సంపేట : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ చెన్నారావుపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్, లింగాపురం మాజీ సర్పంచ్ తప్పెట రమేశ్ కోరారు. లింగాపురంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను మంగళవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. బీఆర్‌ఎస్ హయాంలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పేదల సొంతింటి కల సాకారం చేస్తోందన్నారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మచ్చిక కుమారస్వామి, మాజీ వైస్ ఎంపీపీ పురం రాంబాబు, మాజీ సొసైటీ వైస్ చైర్మన్ రాజబోయిన దూడయ్య, మాజీ ఉపసర్పంచ్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న రమేశ్, నాయకులు

జల్లిలో..

మండలంలోని జల్లిలో కాంగ్రెస్ నాయకుడు కేతిడి వీరారెడ్డి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు బాలునాయక్, నాయకులు కాట శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పట్టాలివ్వాలని వినతి

ఖానాపురం : మండలంలోని ధర్మరావుపేట శివారులోని భూములకు సంబంధించి పట్టాలివ్వాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు వల్లె శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆర్డీఓ ఉమారాణికి రైతులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు. సర్వే నం 185/1, 270/1ల్లో ఉన్న పోరంబోకు భూముల్లో సుమారు 56 ఏళ్లుగా సాగు చేసుకుంటున్నట్టు తెలిపారు. 1992–99 వరకు భూములకు కట్టిన రకం రశీదులు సైతం ఉన్నాయని చెప్పారు. కార్యక్రమంలో రైతులు వెంకన్న, మల్లికార్జున్, సుదన్, జలేంద్రచారి, సత్యనారాయణ, శరత్, యాకస్వామి, రవి, తదితరులు పాల్గొన్నారు.

కోళ్లఫారం ఏర్పాటుకు అనుమతి ఇవ్వొద్దని..

రాయపర్తి : మండలంలోని పన్యానాయక్‌తండాలో కోళ్లఫారం ఏర్పాటుకు అనుమతి ఇవ్వొద్దని తండావాసులు మండల పశు వైద్యాధికారి శృతి, పంచాయతీ కార్యదర్శి శాంతి రాజులకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా తండావాసులు మాట్లాడారు. గొర్రెల ఫారం ఏర్పాటు చేస్తున్నట్టు చిత్రీకరిస్తున్నారని తెలిపారు. గతంలో తండా పరిధిలోని భూముల్లో కోళ్లఫారం ఏర్పాటు పనులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా ఫారం ఏర్పాటు చేస్తున్న చిత్తలూరి సతీశ్ గొర్రెల ఫారం ఏర్పాటు చేస్తున్నట్టు భ్రమింపజేసేలా వ్యవహరిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకట్రాం, మాజీ ఎంపీటీసీ భూక్య క్రాంతి, నాయకులు భూక్య రాజారాం, సక్రు, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.